
# బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్!




**"ఇది విన్నారా?..." యశోదమ్మ చెవులు కొరుకుతూ ఏదో అంటోంది శ్యామల.**

"ఆ! ఏం లాభం లెండి. ఎవరికి తెలియందనీ...!? అంతా పెంపకంలో వుంది. అదుపాజ్ఞలలో మసలుకోవటం అన్నది చిన్నతనం నుంచే రావాలి! మా ఇళ్ళల్లో అయితే ఆడపిల్ల వీధిలో నడవటం అంటూ వుండదు. ఎటు వెళ్ళాలన్నా రిక్షా ఎక్కాల్సిందే.. ఈవిడేమో ఆ మోపెడ్ ఒకటేసుకుని ఎటెళ్ళుద్దో ఏం చేసుద్దో.. మగరాయడిలా! ఆపైన వీధిలో పెట్టి కడగటం, తుడవటం.. ఎవరెవర్నో కూచో బెట్టుకుని రావటం.!! మొన్న వుండబట్టలేక అడిగేసా.. 'ఎవరమ్మా' అని.. 'మంచి ఆర్టిస్టు. పేరు వినే వుంటారు' అంటూ గొప్పగా పరిచయాలు. ఆడదానికి యిటువంటివన్నీ ఎందుకమ్మా? ఇల్లు చక్కబెట్టుకునే. నేర్పరితనం వుంటే చాలదూ!"

వెనక నుంచి వీపు మీద చిన్నగ తట్టినట్టవడంతో వెనక్కు తిరిగిన యశోదమ్మ షాక్ తిన్నదాన్లా నోరెళ్ళబెట్టేసింది.

అనసూయ!

"ఏమిటీ సంగతి. అందరూ యిక్కడ మీటింగు పెట్టేశారు?" తన గురించే 'చర్చ' అని అర్థం అయినా ఏమీ విననట్టే అడిగింది. క్షణం ఆగి తనే అంది, "ఓ రమణిగారు యిక్కడే వున్నారా? మీ కోసమేనండీ రావటం. మీవారు జంక్షను దగ్గర ఆటోకి గుద్దేసి పైగా గొడవపెట్టుకున్నారట. బాగా తాగి న్యూసెన్సు క్రియేట్ చేస్తున్నారని పోలీసులు పట్టుకెళ్ళారు. ఒక్కరు ఇంట్లో ఖంగారు పడుతుంటారేమో అని..." అర్థోక్తిగ చూసింది.

రోజూ ఆ న్యూసెన్సు ఆవిడే భరిస్తుంటుంది. పాపం ఈ రోజు ఆటోవాడు బలైపోయాడు! ఆ మాట పైకన్లేదు.

"ఎలా ఇప్పుడు? మా తమ్ముడు కూడా లేడే!" పోలీసుల ప్రసక్తి రాగానే బెంబేలు పడిపోతూ అంది రమణి.

"పెద్దావిడ.. యశోదమ్మ గార్ని వెంటబెట్టుకుని వెళ్ళండి. ఏమండీ? పాపం భయపడుతున్నారు. వెళ్ళకూడదూ?" నచ్చచెబుతున్నట్టుగా అడిగింది అనసూయే.

"అయ్యొయ్యో! పోలీసు స్టేషన్లకి వెళ్ళానంటే మావారూరుకోరు. నేను బయటకి అడుగుపెట్టడమే ఆయనకి ఇష్టం వుండదు. ఆయనకి బోగోలేదసలు. పడుకుంటానని అంటే యిటు పలకరించిపోదామని తొంగిచూసాను.."

"సర్లెండి. పాపం అవిడేం అడగలేదుగా. ఏదో మంచి స్నేహితులు కదా అని.." 'మంచి స్నేహితులు' అన్న పదాన్ని నొక్కి పలుకుతూ వ్యంగ్యం దాచుకోకుండా అంది. తిరిగి తనే రమణి వైపు తిరిగి.. "రాంగ్ సైడులో పోతున్నందుకు ఫైన్ కట్టమన్నట్టున్నారండీ. ఆటో అతనూ డామేజస్‌కి డిమాండ్ చేసినట్టున్నాడు.

## సింగిల్ పేజీ కథలకు ఆహ్వానం

'ప్రియదత్త' సకుటుంబ సచిత్ర వార పత్రికలో సింగిల్ పేజీ కథలు ప్రచురణార్థం రచయిత(త్రు)లకు ఆహ్వానం పలుకుతున్నాం. సింగిల్ పేజీ కథలు పంపేవారు ఈ క్రింది సూచనలు గమనింప కోరతాము.

★ కథ అర ఠావు సైజులో 3 పేజీలు మించరాదు.

★ పేజీకి ఒక వైపు మాత్రమే రాయాలి.

★ కథ తమ స్వీయ రచన అని, అముద్రితమని, హామీ పత్రాన్ని విధిగా జతపరచాలి.

★ కథ చివరిభాగంలో, చిరునామాను వ్రాయాలి.

★ కథలను తిప్పి పంపగోరువారు తగినన్ని స్టాంపులంటించిన స్వంత చిరునామా గల కవరును జతపరచాలి. - ఎడిటర్

మీ వారేమో అతని కాలర్ పట్టుకుని బూతులు మొదలుపెట్టారు. నేను డబ్బు కట్టేసి విడిపించుదామని చూస్తే అందరూ "మీకేమవుతాడండీ? మీరెందుకు ఇరుక్కుంటారు? కిక్కు దిగితే ఆయనే దారికి వస్తాడు లెండ'ని నన్ను మాట్లాడనివ్వలేదు." అంది.

"ఏం చెయ్యటం మరి? ఇంత రాత్రప్పుడు.." భయము కోపము కలబోసుకున్న దిగులు ధ్వనించింది రమణి మాటల్లో.

"ఏం రాత్రమ్మా... పదేగా అయింది? అయినా ఇంత తెలివి తక్కువ పనేంటమ్మా రమణీ?! మా ఆయనకీ వుంది పాడు అలవాటు. ఆ పిచ్చిలో పడ్డారంటే ఇక మన లెఖ్ఖేం వుండదు. అయితే అంతా ఇంట్లోనే. అలాగే అలవాట్లు మార్చుకునేలా చూసుకో! ఇప్పుడు చూడు.. ఎలా అయిందో.. ఎంత అల్లరి పాలవాల్సి వస్తుందో!" శ్యామల అంది కల్పించుకుంటూ.

"అవున్లెండి. మీ కిలాంటివి నచ్చవని నాకు తెలుసు." రఫీమని అంది అనసూయ అవకాశం వదులుకోకుండా. "మొన్నెప్పుడో మా పనిపిల్ల నేను షాపు నుంచి సానిటరీ నాప్‌కిన్స్ కోసం రాసిచ్చిన చీటీ మీ ఆయనకి చూపించి "ఏంటిదయ్యా ఇది? యాడ దొరుకుద్ది?" అని అడిగిందని మీకు తలకొట్టేసినట్టయిందన్న విషయం వీధిలో నిలబడి అడిగిన వారికి అడగని వారికీ అందరికీ చెప్పి చెప్పి విసుక్కున్నప్పుడే అర్థం అయింది.. మీకిటువంటివి నచ్చవని. పాపం ఆ పిల్లకేం తెలుసు.. రమణి గారికేం తెల్సు మీ సంగతి!"

శ్యామల మొహం మాడ్చుకుంది. "మరే నమ్మా, నాకు ఏవీ తెలియదు. రెండోవాళ్ళ విషయాల్లో కల్పించుకోనసలు! మా ఆయనకీ ఇటువంటివి ఇష్టం వుండదు. ఏం చేద్దాం!" అంది.

ఒక్కొక్కరుగా అందరూ తప్పుకోవటంతో కళ్ళనీళ్ళ పర్యంతం అవుతున్న రమణిని చూసి వెళ్ళబోయిన అనసూయ ఆగింది. కసితో రగిలిపోతున్న గుండె కాస్త శాంతించింది. రమణి వాళ్ళింట్లో చిన్న స్పూను కిందబడినా తనున్న వాటాలోకి వినిపిస్తూనే వుంటుంది. ఉదయం పని భారంతో విసుగుచెందుతూ, సాయంకాలాలు ఆర్థిక భారంతో బ్రతుకుపైనే విరక్తి పెంచుకుని అమ్మలక్కలతో పంచుకుంటూ, రాత్రిళ్ళు తాగొచ్చి భర్త పెట్టే ఆరళ్ళు భరించలేక భరిస్తూ ఆ మనిషికోసమే బెంబేలు పడిపోతూ కళ్ళనీరు కక్కుకుంటున్న రమణి!!

"కావాలంటే నేను మీతో వస్తాను గాని.. నిజంగా అరెస్టు చేసారో.. బెదిరించి వదిలిపెట్టేశారో తెలియదు. ఏ పోలీసు స్టేషనుకు తీసుకుపోయింది కూడా నిర్ధారణగా తెలీదు. మనిద్దరం వెళ్ళి వాకబు చేయటం కంటే ఎవరైనా తెలిసినవారిని వెంటబెట్టుకుని వెళ్ళటం మంచిదనుకుంటా. నాకు తెలిసిన ఒక జర్నలిస్టు ఫ్రెండున్నాడు. మీరు వెళ్దాం అంటే వాళ్ళ పత్రికాఫీసుకు వెళ్ళి ప్రయత్నిద్దాం." అనునయంగా అంది.

"వద్దు లెండి. వాళ్ళ చుట్టూ ఎక్కడ తిరగను!? పత్రికాఫీసులకి వెళ్ళానని తర్వాత మా అయనకి తెలిస్తే నన్ను పాతేస్తారు. నిన్నెవరు పూనుకోమన్నారు అని. అయినా అప్పుడు ఆ ఆఫీసుల చుట్టు ఎక్కడ తిరగటం? రెండో ఆట వదిలాక మా తమ్ముడు వస్తాడు. వాడు చూస్తాడు" మానుతున్న గాయాల్ని తిరిగి కెలికినట్లయింది అనసూయకు.

"మరే. ఒక రాత్రి పూటకే పోలీసు స్టేషన్లో పడుంటే మట్టుకేంలెండి.. ఫర్ ఎ ఛేంజ్" కసిగా అని తన వాటాలోకి వచ్చేస్తూ ఒక క్షణం



ఆగి అంది-"అవసరం అయినప్పుడు అయిన వాళ్ళే మొహం చాటేసుకుంటారు. మనకి నిజంగా సాయపడేది ఎవరని గ్రహించటం మంచిది."

*　　*　　*

అవమానం భరించలేక కోపంతో కసి తీర్చుకుంటూ మాటకు మాట జవాబిచ్చి ఉంటే వచ్చింది గాని... సమాజం తనను పనిగట్టుకుని ఎందుకు విసిగిస్తుందో అనుకుంటే నీరసం నిస్సహాయతతో కూడుకున్న నిస్సత్తువ ముంచుకొచ్చి సోఫాలో కూలబడిపోయింది అనసూయ. తను ఎవరి విషయాల్లోనూ జోక్యం చేసుకోకపోయినా.. తన పనేదో తాను చేసుకుంటూ పోవాలని చూసినా అడుగడుగునా తనను ఎందుకు వేధిస్తారో!?

ఈ రోజైతే వాళ్ళ నోళ్ళు మూయించ గలిగింది.. కాని.. ఎన్నాళ్ళు ఈ ఎదురీత?

అసలెందుకు మనిషికి మనిషికీ మధ్య ఈ దూరాలు? ఈ విభేదాలు- విద్వేషాలు?!

"అబ్బబ్బ. మగరాయుడిలా ఆ తిరుగుళ్ళేమిటండీ బాబూ!"

" ఆడదంటే కాస్త అదుపు, అణకువ ఉండాలి. మా అమ్మాయి మావారు గానీ, మా అబ్బాయిగానీ వెంటలేందే ఎటూ వెళ్ళదు. అసలే కాలం బాగా లేదు.."

కలగాపులగంగా చెవుల్లో రింగుమంటున్న యిరుగు పొరుగువారి మాటలు భరించలేక దిండులో మొహం దాచుకుని పడుకుంది. స్విచ్చాఫ్ చేసి కలతన్ని పక్కకు నెట్టి వేయగలిగే విధానం.. స్విచ్ ఆన్ చేసినట్టు మనశ్శాంతిని పొందే ఏర్పాటూ ఏ సైంటిస్టూ చేయడేం?!

"బాధ పడకండి!" లీలగా వినిపించిన కంఠస్వరం.

గుండెనుంచి గుండెకు అందిన మౌన సందేశం!

"ప్రతి మనిషికీ ఎంతో కొంత స్వార్థం అనేది ఉండాలి. అది తప్పు కాదు." నచ్చ చెబుతూ అన్నమాట.

"నాది స్వార్థమా?" బేలగా ప్రశ్నించింది మనసు. 'అవసరం చెయ్యకపోతే గడవని సమస్య'.


"ఆలోచించి చూడండి. అవసరాలు కొంత వరకు మనం సృష్టించుకునేవేనేమో."

'.....'

"ఏదైనా ఇది నాకు కావాలి.. ఇది నేను చూడాలి.. ఫలానా చోటకి వెళ్ళాలి. ఇవన్నీ మన ఇష్టాలు! లోకం దృష్టిలో అదే స్వార్థం!! ఇంకా చెప్పాలంటే బరితెగించటం అవుతుంది!!! ఏదైనా సాధించాలంటే నిగ్రహం.. సహనం అలవాటు చేసుకోవాలి. తప్పదు." క్లుప్తంగా నిర్వికారంగా అన్నాడు.

## భారతీయం

ఈ మధ్య చేసిన ప్రకటన ప్రకారం ఈ క్రింది హిందీ పదాలు ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లీషు డిక్షనరీలో క్రొత్తగా చోటుచేసుకున్నాయి. అచ్చా, ఆలూ, చడ్డీ, దేశి, ఫిల్మి, గోరా, యార్ వగైరా వగైరా.... ఇవికాక ఎక్కువగా చోటుచేసుకున్న పదాలు మన తిండికి సంబంధించినవి. మసాలా, బతి, టిక్కా, మూలి వగైరా. దీనికి కారణం యూరప్‌లో మన దేశపు భోజనాలు, హోటళ్ల ప్రసిద్ధి కావటమే నంటున్నారు అనుభవశాలులు. ఈ



మధ్య ఎవరో చెప్పారు ఇంగ్లీష్ పదం షాంపూ హిందీ పదం 'చంప' నుండి వచ్చిందని. రష్యా పంపిన ఉపగ్రహం స్పుట్నిక్, - సహ, పథక్ పదాల సమన్వయం. మన తెలుగు, అరవ భాషలనుండి కూడా కొన్ని పదాలు ఇంగ్లీషులో ఎప్పుడో చేరాయి అన్న సంగతి చాలామందికి తెలుసు. పందికొక్కు, ముంగిస, పల్లకి, కట్టమరం (తమిళం) వంటి మాటలు ఉదాహరణలు. శుద్ధ ఆంగ్ల భాషా ప్రవీణులు ఈ అన్యభాషా ప్రవేశాన్ని తమ భాష మీద దండయాత్రగా భావించి గర్హిస్తున్నప్పటికీ యదార్థవాదులు మాత్రం ఈ పరభాష ప్రవేశం ఇంగ్లీష్ భాష అభివృద్ధికి దోహదమిస్తుందని నమ్ముతున్నారు. మరి మీరేమంటారు? **- వి.కె. మోహన్**

"కావాలనిపించింది పొందలేని సందర్భాలు... చెయ్యాలనిపించి చెయ్యలేకపోయే పరిస్థితులు ఎదురైతే? ఎదురౌతూనే వుంటే?"

"అదే మరి. స్వతంత్రంగా బ్రతక కలగాలి అని కలలు కనటం మాత్రమే కాదు.. అందుకు తగిన సాధన అవసరం. లేదంటే ఘర్షణలు.. వ్యసనాలూ.. మనస్పర్థలూ తప్పవు.."

"అంటే?"

"సమాజ నిర్మాణం ఎంత విచిత్రం అంటే మనకు మనం స్వతంత్రంగా బ్రతకాలి అనుకున్నా సాధ్యపడనివ్వదు. ఎదురొడ్డి పోరాడాలంటే వృత్తి విద్యలతో ప్రతివ్యక్తికీ ఎంతో కొంత నైపుణ్యం అవసరం. ఒకరి మీద ఒకరు ఆధారపడటం ఎక్కడ మొదలవుతుందో అప్పుడే అణచివేత వేధింపులు మొదలవుతాయి. ఆధారపడక తప్పని పరిస్థితులు. గాంధీ మహాత్ముడు చెప్పిన ప్రాథమిక విద్యాబోధన అన్నది అదే. చదివిన బియ్యేలు, ఎమ్మేలు ఉద్యోగాలు సంపాదించి పెట్టనప్పుడు 'స్వార్థం' నీడలో రౌడీయిజం.. టెర్రరిజం.. యిలా ఎన్నెన్నో చోటు చేసుకుంటాయి. ఇన్ని తెలిసిన మన నాయకులు, మేధావులు ఇంకా ఈ విద్యలని 'కులవృత్తుల' స్థాయిలోనే ఎందుకు చేస్తున్నారో గాని.. అదే సాధ్యం అయినప్పుడు..."

"ఆ అన్నీ చేయగలిగిన వాడూ ఏ తాగుడుకో మరింకేదో వ్యసనానికి లోనవుతున్నాడే..."

మొదటిసారి మౌనం సమాధానం అయింది.


ఒక నిముషం ఆగి తిరిగి జవాబిచ్చాడు-

"పుట్టుకతో ఏ వ్యక్తీ చెడ్డవాడూ వ్యసనపరుడూ కాదు కదా? మన చుట్టూ వున్న సమాజం.. మన కుటుంబీకులు అందుకు కారణం. పరిస్థితులు అతడ్ని ప్రభావితం చేస్తాయి. కట్టడి చెయ్యవు. బలహీన మనస్కుడు వ్యసనాలకు లొంగిపోతాడు. చెడు ప్రవర్తన అలవాటు చేసుకుంటాడు.. కదా?! తీరని వ్యధ కూడా ఒక్కోసారి వ్యసనాలకు బానిసలను చేస్తుందేమో...!"

"ప్రకృతి ముందు స్త్రీ పురుషులు సమానులే అయినా మరి స్త్రీ అంత త్వరగా విలువల్ని ధిక్కరించదు. మగవాడే మరి మదిర-మదవతి అనెందుకు అనుకుంటాడు?"

నవ్వాడు.

"దానికి నువ్వు చెప్పే 'లింగ వివక్ష'..'స్త్రీ విముక్తి'.. ఇటువంటి పెద్ద పెద్ద మాటలు అవసరం లేదేమో. మగవాడు వ్యసనపరుడైనా



## మానవజన్మ గొప్పతనం

సకల ప్రాణుల్లో మానవజన్మ దుర్లభం. అందునా జ్ఞాని అవటం ఇంకా కష్టం. ఇది మంచి, ఇది చెడు అని తెలుసుకునే వివేచనా శక్తి కలిగి వుండటమే జ్ఞానం. జ్ఞాని అయినవాడు ఇతరులకి సన్మార్గం చూపగలడు. అట్టివారితో సత్సంగం ఏర్పడటం మరింత కష్టతరం. కానీ ఇవన్నీ గ్రంథాలద్వారా, సమాచార సాధనాలద్వారా నేడు మనకి అందుబాటులో వుంటున్నాయి. వాటిని గురించి తెలుసుకొని యువతరం తమ జీవనశైలిని, జీవనసరళిని మార్చుకోటం ఎంతో అవసరం. తెలుసుకోటం ఒక భాగం మాత్రమే. వాటిని ఆచరించటం, ఇతరులకి తెలియబర్చటం ఇంకోభాగం. మంచి విషయాలను ఇతరులకు పంచి ఇవ్వటంలో వున్న తృప్తి, ఆనందం మరే పని చేసినా లభించవు. ఇచ్చటలో వున్న హాయి మరెక్కడా లేదు, వుండదు.

**– రాధామనోహరన్**

శారీరకంగా కాస్త బలవంతుడు కాబట్టి భయపెట్టి దౌర్జన్యం చేసి తన పంతం నెగ్గించుకుంటూ వస్తున్నాడు. నిజమే. కాని సీత రాముడితో సమానమై బలం వున్నదని శివధనుస్సు ఎత్తి పడేసిన ఘట్టంతో ఆనాడే వాల్మీకి చెప్పాడు. 'సంప్రదాయం' 'సంస్కారం' అన్న ఇనుప చట్రంలో బిగుసుకున్న స్త్రీ అంతర్మథనాన్ని యుంగ్ మహాశయుడు అర్కీటైపల్ ఇమేజరీస్ ఏర్పడి మన ఆచరణను ఎలా ప్రభావితం చేస్తాయి అన్న సందర్భంలో చక్కగ వివరించాడు. శాస్త్ర జ్ఞానం.. చదువు అన్నవి అందుకే అందరికీ అవసరం అన్నది. ఎటువంటి పరిస్థితులు ఎదురైనా మనిషి జన్మతః ఏర్పరచుకున్న స్వభావానుసారంగానే రియాక్ట్ అవుతాడు. మార్పును స్వీకరించడమా వద్దా అన్నది మన ఆ స్వభావాన్ని బట్టే వుంటుంది గాని మరెవరో వచ్చి మనల్ని సంస్కరించరు. నువ్వు చేయలేని దాన్ని వేరే వాడి మీద రుద్దడం అనానుషం!" అవేశంగ పలికిందతడి స్వరం.

"లోకోభిన్నరుచి! జీవితాన్ని సూత్రీకరించి బ్రతకాలని చూస్తే అంతా అయోమయంగానే వుంటుంది." అలా తనే అన్నాడు, తనని తాను సంయమనపరచుకుంటూ.

"మరే! ఏది ఎలా జరిగినా భరించాల్సింది భరించక తప్పదు. షరా మామూలే!"

నవ్వాడు. బుజాల చుట్టు బిగిసిన కౌగిలిలో నిశ్చింతగ ఒదిగిపోయింది అనసూయ.

* * *

"మేడం నీళ్ళు పట్టుకోండి.. ఎక్కువసేపు రావు." తలుపులు దబదబ బాది చెబుతున్న వాచ్‌మెన్ అరుపు.

బద్ధకంగ కళ్ళు తెరిచింది అనసూయ.

కలల పరిష్వంగంలో పరవశించిన మనసుకు అందిన చందన లేపం.. కల కరిగిపోతూ కరిగిపోతూ మిగిలిన అగరుధూప పరిమళం! పచ్చటి చెట్ల గుబుర్ల నీడల్లో సేదదీరిన గుండెకు మెల్లమెల్లగ పొడసూపే వెలుగు తెరల మధ్య తెరమరుగవుతున్న కలల సౌరభాలు.. ఏదో తెలియని ఇబ్బంది...

ఇదంతా ప్రేమేనా? ఏమో. కావచ్చు - కాకపోవచ్చు. ఎవరికి వారుగ సంకుల సమరం సాగిస్తూ బ్రతుకు సాగించాల్సి రావటం విధి విధానమే అయినా అనుభవించిన అందమైన అనుభూతిని ఏదోరీతిగ పంచుకోవాలని అనిపించటం అయితే వింతేం కాదుగా?!

* * *

ఆటోదిగి వేడిగాలి నుంచి కొంగును చెవులమీదుగా అడ్డంగా కప్పుకుంటూ వడివడిగా నడిచింది అనసూయ. నడుస్తూనే చేతిలోని పుస్తకాన్ని మరోసారి మృదువుగా స్పృశించింది. "బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్"! కావ్యసంపుటి!! రసార్ద్ర హృదయంతో రగిలిపోయే గుండెకు అద్దంపట్టే అతి అరుదైన రచన. కళాకారుడైన వాడే అర్థంకాని వ్యధతో తపనతో బ్రతకాల్సి రావటం ఒక శాపం అంటాడు రచయిత. ఎన్నిసార్లు చదివినా చదివిన ప్రతిసారి ప్రతి వాక్యం ఒక కొత్త అర్థాన్ని విప్పి చెబుతున్నట్టే అనిపిస్తుంది. ప్రతి పదము తన ఎద 'రొద'ను ప్రతిధ్వనింప చేస్తున్నట్టే వుంటుంది. అంతకు మించిన కానుక పుట్టినరోజుకి ఏం యివ్వగలదు?

ఒక జ్ఞాపిక అది. పంచుకోలేని ఎదలోని 'మాట'ను విప్పి చెప్పే చిరుకానుక.

కొంగును చేతిలో పట్టుకునే బెల్లును కొట్టేందుకు చాచిన చేయి అప్రయత్నంగా ఆగిపోయింది.

ఉత్సాహంతో ఉరకలు వేస్తూ వువ్వెత్తున ఎగసిపడిన అందమైన అల బండరాతిని ఢీకొని.. నేలబారుగా విరిగి కూలిపోయిన అనుభూతి!! భుజాల మీద ఆచ్ఛాదనగా వున్న చీరకొంగు జారిపోతూ జారిపోతూ నగ్నసత్యాన్ని దేన్నో ఎదకు పట్టి యిచ్చిన భావం– ఆమె ఆశలను కలలను వెక్కిరిస్తున్నట్టు పడున్న తాళంకప్ప... వరండా గ్రిల్లులోంచి లోపల డైనింగు టేబిలు మీద అస్తవ్యస్తంగ పడివున్న సీసాలు.. కాళీ గ్లాసులు... గాలికి అటు ఇటు వూగుతూ అందిస్తున్న సంకేతం.

"తీరని వ్యధ ఒక్కోసారి మనిషిని వ్యసనాలకు బానిసను చేస్తుంది.."

రాత్రి కలల సుషుప్తిలో విన్నదానికి అక్షరాలా అర్థం వివరిస్తున్నట్టు దృశ్యం.

అటు ప్రేమ మత్తులో తాను దేన్నీ లెక్కచెయ్యని తత్వం అలవాటు చేసుకుంటే... సారామత్తులో.. తను..!

గుండెలోని తేమను స్పృశించిదాని వునికినే పరీక్షిస్తున్న అనుభవం.

ఊహ తెలిసిన తర్వాత యిలా ఎన్నో సందర్భాలలో ఎన్నో మార్లు ఎదురైన అనుభవమే అయినా లోకం ఏమిటో గ్రహింపుకు వచ్చాక మాత్రం గుండె చమరించటం అన్నది మాత్రం.. యిటువంటప్పుడే!

"ఎవరి కర్మకు వారే బాధ్యులు అంటుంది తత్వశాస్త్రం. ఎవరి కలలకు వారే బాధ్యులు అంటుంది మనస్తత్వశాస్త్రం. బ్రతుకు వీణపై విది పలికించే స్వరాలు ఎప్పుడు ఏ రకంగా రూపుదిద్దుకుంటాయా అన్నది మాత్రం ఏ శాస్త్రానికీ అందని విషయం.. మధుపానం కూడా ఒక 'కళే' కాగలిగిన నాడు.. కన్నీళ్ళు కలతలు కష్టాలు ఏవీ లెక్కలోకి రావేమో!!! *

**ఈ రచయితకు బహుమతి సొమ్ము త్వరలోనే అందజేయబడుతుంది.**

**– ఎడిటర్**